TEL : T/TG/2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

సంపుటి : 01 సంచిక : 263 | గురువారం ,మే 29 ,2025 | పబ్లిషర్ హైదరాబాద్ | పేజీలు 5 | వెల-5

# దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉంది

» దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందని సీఎం రేవంత్ అన్నారు.
» సమాన సమాజ సాధనే లక్ష్యంగా పని చేస్తుందని తెలిపారు.
» బీఆర్ఎస్ ప్రభుత్వం దళిత, యాదవులను విద్యకు దూరం చేసిందని ఆరోపించారు.
» ప్రభుత్వం 1 ఏడాదిలోనే 59 వేల ఉద్యోగాలు భర్తీ చేసిందన్నారు.
» గత ప్రభుత్వం గ్రూప్-1 పరీక్షలు నిర్వహించలేదని విమర్శించారు.
» ప్రస్తుతం 563 గ్రూప్-1 పోస్టుల భర్తీ జరుగుతోందని తెలిపారు.
» సురవరం ప్రతాపరెడ్డి, చాకలి ఐలమ్మ పేర్లతో యూనివర్సిటీలకు పేరు పెట్టినట్లు చెప్పారు.
» యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రారంభించినట్లు చెప్పారు.
» చదువే సామాజిక గుర్తింపు తీసుకొస్తుందని, కులం కాదు అని స్పష్టం చేశారు.
» మురళి ఆకునూరిని విద్యా కమిషన్ చైర్మన్‌గా, గడ్డం ప్రసాద్ కుమార్‌ను అసెంబ్లీ స్పీకర్‌గా నియమించిన ఘనత తమదని అన్నారు.
» యువత విద్యపై దృష్టి పెట్టాలని, మొదటి 25 ఏళ్లలో కష్టపడితే జీవితంలో రాణించవచ్చని హితవు చెప్పారు.



**హైదరాబాద్:**
సమ సమాజ సాధనే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. తమ హయాంలో మెరుగైన విద్య అందిస్తున్నామన్నారు సీఎం రేవంత్. గత ప్రభుత్వం దళిత, యాదవ పిల్లలను విద్యకు దూరం చేసిందని విమర్శించారు. దళితులు చెప్పులు కుట్టుకోవాలా?, యాదవులు గొర్రెలు కాసుకోవాలా? అని సీఎం రేవంత్ ప్రశ్నించారు. ఎవరైనా బాగా చదవుకుంటేనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు సీఎం రేవంత్.హైదరాబాద్ లో సోషల్ వెల్ఫేర్ గురుకులాల విద్యార్థులకు అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. తమ ప్రభుత్వం ఏడాది కాలంలోనే 59 వేల ఉద్యోగాలిచ్చిందని, గత ప్రభుత్వం మాత్రం ఉద్యోగాల భర్తీకి సంబంధించి నోటిఫికేషన్ల ఇవ్వలేదన్నారు. గత ప్రభుత్వం ఎందుకు నోటిఫికేషన్ల ఇవ్వలేదని సీఎం రేవంత్ నిలదీశారు. 2011 తర్వాత గ్రూప్1 పరీక్షలు నిర్వహించలేదన్నారు. ఇప్పుడు తమ ప్రభుత్వం 563 గ్రూప్-1 పోస్టులు భర్తీ చేస్తున్న సంగతిని సీఎం రేవంత్ గుర్తు చేశారు.'ఇవాళ తెలంగాణ వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి జయంతి. వారి స్ఫూర్తిని కొనసాగించేందుకు తెలుగు యూనివర్సిటీకి వారి పేరు పెట్టుకున్నాం. మహిళా యూనివర్సిటీకి వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టుకున్నాం. ప్రజల కోసం పాటుపడిన వారే చరిత్రలో నిలిచిపోతారు. జవహర్ లాల్ నెహ్రూ, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కాంగ్రెస్ కొనసాగిస్తోంది. కులం వల్ల ఎవరికీ గుర్తింపు రాలేదు.. మంచి చదువుతోనే అందరికీ గుర్తింపు వచ్చింది. దళితులు, గిరిజనులు, బలహీనవర్గాలు ఆత్మన్యూనత భావాన్ని వీడాలి. వారిలో ఆత్మన్యూనత భావాన్ని తొలగించేందుకే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ను ఏర్పాటు చేస్తున్నాం. బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు బర్రెలు, గొర్రెలు, చేపలు వంటి స్కీములు ఇచ్చారు. కానీ మీకు చదువు చెప్పి రాజ్యాధికారంలో భాగస్వాములను చేస్తామని ఎందుకు చెప్పలేదు?,
ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వకుండా పదేళ్లు నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడింది వాస్తవం కాదా?, కానీ మేం మొదటి ఏడాదిలోనే 59 వేల ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేశాం. మొదటి ఏడాదిలోనే ఇన్ని ఉద్యోగాలు భర్తీ చేసిన ఘనత మా ప్రభుత్వానిది. గ్రూప్ 1 పరీక్షలు నిర్వహించి ఫలితాలు విడుదల చేశాం. కానీ నోటికాడి కూడును కిందపడేసినట్లు.. రాజకీయ కుట్రతో నియామక పత్రాలు ఇవ్వకుండా అడ్డుకున్నారు పదేళ్లలో గ్రూప్ 1 పరీక్షలు కూడా నిర్వహించని పార్టీలు కోర్టులో కేసులు వేసి అడ్డుకుంటున్నారు. అందుకే ఇది సామాజిక సమస్యగా మారుతోంది.

మిగతాద్ది 2 లో



2లో..

## ధాన్యం రవాణాకు వాహనాలు అందుబాటులో ఉంచాలి

- పౌర సరఫరాల శాఖమంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి
- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రులు పొంగులేటి, తుమ్మల సూచనలు

**హైదరాబాద్:**
ధాన్యం రవాణా కోసం సమస్యలు తలెత్తకుండా రవాణా, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పని చేసి అవసరమైన వాహనాలు అందుబాటులో ఉంచాలని పౌరసరఫరాల శాఖమంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆదేశించారు.

## తెలంగాణ కాంగ్రెస్ నేతలతో మీనాక్షి నటరాజన్ సమీక్ష



**హైదరాబాద్:**
తెలంగాణ కాంగ్రెస్ నేతలతో ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ సమావేశమయ్యారు. హైదర్‌గూడలోని క్యాంపు కార్యాలయంలో పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలతో ఆమె సమీక్ష నిర్వహిస్తున్నారు. ఇవాళ ఆదిలాబాద్, పెద్దపల్లి, కరీంనగర్, నిజామాబాద్, జహీరాబాద్, మెదక్, మల్కాజిగిరి లోక్‌సభ స్థానాల నేతలతో ఆమె సమావేశం ఏర్పాటు చేశారు. తొలుత ఆదిలాబాద్ లోక్‌సభ స్థానాల నేతలతో సమీక్షించారు. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, పోటీ చేసిన అభ్యర్థులతో మీనాక్షి నటరాజన్ విడివిడిగా సమావేశం కానున్నారు.

## ఎన్ని కుట్రలు సృష్టించినా వాస్తవమే నిలుస్తుంది కేటీఆర్



2 లో

**హైదరాబాద్:**
మేడిగడ్డ బ్యారేజీపై ఎన్డీఎస్ఎ ఇచ్చిన నివేదికపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. క్షేత్రస్థాయిలో కనీస పరీక్షలు చేయకుండానే ఎన్డీఎస్ ఇచ్చిన నివేదికను ఎల్ అండ్ టీ పూర్తిగా తిరస్కరించడం రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కారుకు, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి పూర్తిగా చెంపపెట్టు లాంటిదే అంటూ విమర్శలు చేశారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ ట్విట్టర్ వేదికగా..'మేడిగడ్డ బ్యారేజీపై ఎన్డీఎస్ఎ ఇచ్చిన నివేదిక అంతా బూటకమని ఇప్పటిదాకా బీఆర్ఎస్ చెబుతున్న మాటే అక్షరాలా నిజమని తేలిపోయింది. కనీస పరీక్షలు నిర్వహించకుండా ఎన్డీఎస్ఏ తుది రిపోర్టు ఎలా ఇస్తుందని ప్రపంచ ప్రఖ్యాత నిర్మాణ సంస్థ ఎల్ అండ్ టీ సూటిగా ప్రశ్నించడంతో ఈ నివేదిక తప్పులతడక అని రుజువైపోయింది. క్షేత్రస్థాయిలో కనీస పరీక్షలు చేయకుండానే ఎన్డీఎస్ ఇచ్చిన నివేదికను ఎల్ అండ్ టీ పూర్తిగా తిరస్కరించడం రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కారుకు, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి పూర్తిగా చెంపపెట్టు లాంటిదే.నాడు అసెంబ్లీ ఎన్నికల వేళ గంటల వ్యవధిలో ఇచ్చిన ప్రాథమిక నివేదికను మొదలుకుని, ఏడాదిన్నర దాకా సాగదీసి ఇటీవల ఇచ్చిన తుది నివేదిక వరకూ రెండింటిలోనూ అడుగడుగునా వ్యత్యాసాలు, పొంతనలేని అంశాలుండటం రిపోర్టు డొల్లతనాన్ని బయటపెట్టింది. ఇలాంటి పనికిరాని రిపోర్టును పట్టుకుని ఎన్డీఎస్ఏ నివేదికనే తమకు ప్రామాణికమని ముఖ్యమంత్రి రేవంత్, రాష్ట్ర ప్రభుత్వం చెప్పడం వారి అసమర్థతకు, చేతకానితనానికి, దివాలాకోరు విధానాలకు నిదర్శనం.



## అనుకున్న సమయానికే రైతుభరోసా నిధులు జమ చేస్తాం: మంత్రి తుమ్మల

**హైదరాబాద్:**
రైతులకు మంచి రోజులు వస్తున్నాయని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. చిన్న రాష్ట్రం, కొత్త రాష్ట్రమైన తెలంగాణ ఆర్థిక సమస్యల్లో చిక్కుకుందని చెప్పారు. వాటిని అధిగమించి సీఎం రేవంత్‌రెడ్డి రుణమాఫీ చేశారన్నారు. గతేడాది మొదటి పంట కాలంలోనే రైతుల ఖాతాల్లో రూ.33 వేల కోట్లు వేశారన్నారు. దేశంలోనే అత్యధిక ధాన్యం సేకరించిన రాష్ట్రం తెలంగాణ అని చెప్పారు. అనుకున్న సమయానికే రైతుభరోసా నిధులు వేస్తామని హామీ ఇచ్చారు. అతి త్వరలోనే నల్గొండ జిల్లాలో పామాయిల్ పరిశ్రమ నిర్మాణం పూర్తి చేస్తామన్నారు.



2 లో

## శానిటేషన్ సిబ్బందిని తొలగింపు కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై కవిత మండిపాటు

**హైదరాబాద్,మే28:**

కాంగ్రెస్ పాలనలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సంక్షేమశాఖ గురుకుల పాఠశాలలో సంక్షేమం కొరవడిందని, పిల్లలే టాయ్‌టెల్‌ఉ శుభ్రం చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని, ఉన్న పరిస్థితిపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పందించారు. స్వీపింగ్, శానిటేషన్ కోసం ఒక్కో గురుకుల పాఠశాలకు ప్రతి నెల బీఆర్ఎస్ ప్రభుత్వం రూ . 40,000 కేటాయిస్తే నలుగురు తాత్కాలిక ఉద్యోగులు పనిచేసేవారని కవిత గుర్తు చేశారు. వీరు టాయిలెట్లు-, తరగతి గదులు శుభ్రం చేసేవారు. గత సంవత్సరం ఆగస్టు నెల నుండి ఈ పద్ధతి కాంగ్రెస్ ప్రభుత్వం తొలగించినందున పిల్లలే టాయిలెట్లు-, గదులు మాత్రమే కాకుండా పాఠశాల హాస్టల్ ఆవరణలోని బయటి పనులు అన్ని కూడా విద్యార్థులే రెగ్యులర్‌గా చేసుకోవాలని చెప్పారని కవిత పేర్కొన్నారు. కామారెడ్డి జిల్లా భిక్కనూరు గురుకుల పాఠశాలలోని వాచ్‌మెన్ వాటర్ ట్యాంక్ క్లీన్ చేస్తూ ప్రమాదవశాత్తు మరణించగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి.

## సూర్యాపేటలో శిశు విక్రయాల కలకలం.. 10 మంది చిన్నారుల స్వాధీనం




మిగతాది 2లో

**సూర్యాపేట నేరవిభాగం:**
సూర్యాపేట జిల్లా కేంద్రంగా అక్రమంగా శిశువులను దత్తత తీసుకొని విక్రయిస్తున్న అంతరాష్ట్ర ముఠాను పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. ముఠాలోని మొత్తం 13 మంది నిందితులను అరెస్ట్ చేసి, 10 మంది చిన్నారులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ముఠా మూడేళ్లుగా తెలంగాణ వ్యాప్తంగా 28 మంది పిల్లలను అక్రమంగా రవాణా చేసినట్లు గుర్తించారు. కేసు వివరాలను సూర్యాపేట ఎస్పీ నరసింహ జిల్లా పోలీసు కార్యాలయంలో మీడియాకు వెల్లడించారు. మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాల నుంచి శిశువులను తక్కువ ధరకు కొనుగోలు చేసి.. ఇక్కడికి తీసుకొచ్చి రూ.5 లక్షల నుంచి 10 లక్షల వరకు విక్రయిస్తున్నారు. సూర్యాపేట విద్యానగర్‌కు చెందిన నక్క యాదగిరి (ఏ1), ఉమారాణి (ఏ2) దంపతులు కోడిగుడ్ల వ్యాపారం

## ముప్పై ఏళ్ల పోరాటానికి దక్కిన గుర్తింపు

- పద్మశ్రీ ఉద్యమకారులకు దక్కిన గౌరవం
- మందకృష్ణ మాదిగా వెల్లడి

**హైదరాబాద్,మే28:**
వ్యక్తిగతంగా నా పేరుతో పద్మశ్రీ వచ్చినా.. ఇది ఉద్యమకారులందరికీ దక్కిన గౌరవం అని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పేర్కొన్నారు. పద్మశ్రీ పురస్కారం ఉద్యమానికి దక్కిన అభినందనలు అని తెలిపారు. 1994లో ఉద్యమం మొదలైందని, ఎమ్మార్పీఎస్‌ది ముప్పై ఏళ్ల పోరాటమన్నారు. సమాజంలో అన్ని వర్గాల అండదండలతోనే ఉద్యమం సాధ్యమయిందన్నారు. సుప్రీంకోర్టు సైతం ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని మందకృష్ణ మాదిగ అన్నారు. మంగళవారం సాయంత్రం రాష్ట్రపతి భవన్‌లో నిర్వహించిన పద్మ పురస్కారాల రెండో విడత ప్రదానోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతుల మీదుగా మందకృష్ణ పద్మశ్రీ పురస్కారాన్ని అందుకున్నారు.



02

# సంపాదకీయం

## బంగ్లాదేశ్‌లో ముసలం!



జవాబుదారీతనం లేని అధికారం అరాచకానికి దారితీస్తుంది. దేశ మనుగడనే ప్రశ్నార్థకం చేస్తుంది. బంగ్లాదేశ్‌లో నిరుడు ఆగస్టు తిరుగుబాటు తర్వాత జరుగుతున్న పరిణామాలు గమనిస్తే ఈ అభిప్రాయం కలుగుతుంది. నోబెల్ శాంతి బహుమతి గ్రహీత, ఆర్థిక నిపుణుడు మహమ్మద్ యూనస్ ప్రధాన సలహాదారుగావున్న అక్కడి తాత్కాలిక ప్రభుత్వం ఇష్టానుసారం నిర్ణయాలు తీసుకుంటున్నది. ఒకపక్క సత్ప్రవర్తన లేని ప్రభుత్వోద్యోగులకు త్వరగా ఉద్వాసన పలికేవిధంగా సర్వీసు నిబంధనలు మార్చటం, మరోపక్క అరకొర జీతాలతో నెట్టుకొస్తున్న ఉపాధ్యాయులకు మెరుగైన వేతనాలివ్వటంలో విఫలం కావటం వగైరాలు అసంతృప్తికి దారితీసి నాలుగు రోజులుగా దేశవ్యాప్తంగా సమ్మె సాగుతోంది. ఈలోగా అమెరికా ఒత్తిడికి లొంగి లోపాయకారీగా సెయింట్ మార్టిన్స్ దీవిని కట్టబెట్టేందుకు యూనస్ పావులు కదిపారు. అంతేకాదు... దాని ఆదేశాలతో చిట్ట గాంగ్- రఖినే కారిడార్‌ను 'మానవతా సాయం' అందించటానికి వీలుగా అప్పగించాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ రెండింటిపైనా దేశంలో తీవ్ర నిరసనలు వ్యక్తంకావటంతో పాటు సైన్యం నుంచి సైతం వ్యతిరేకత వచ్చింది. పర్యవసానంగా పది నెలలకు పైగా బాధ్యత లేని అధికారం చలాయి స్తున్న ప్రభుత్వం చిక్కుల్లో పడింది. గత్యంతరంలేని స్థితిలో తన నిర్ణయాలను వెనక్కు తీసుకుంది.తాత్కాలిక ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది మొదలు దేశంలో వరస వైపరీత్యాలు చోటు చేసుకుంటున్నాయి. ఛాందసవాదులు కత్తులు కటార్లతో రోడ్లపైకొచ్చి ముస్లిం మహిళలు బురఖా ధరించాలని హుకుం జారీచేస్తూ హడావిడి మొదలుపెట్టారు. దాన్ని బేఖాతరు చేసిన మహిళలను నడిరోడ్డుపై దండించటం, జైళ్లపాలు చేయటం కొనసాగాయి. మైనారిటీ హిందువులపై దాడులు, దౌర్జన్యం, అక్రమ అరెస్టులు మామూలే. వీటని సరిదిద్దటానికి బదులు అంతా మీడియా సృష్టి అని యూనస్ దబాయింపులకు దిగారు. ఒకనాడు తూర్పు పాకిస్తాన్‌గా వున్న తమపై పాక్ పాలకుల అకృత్యాలను మరిచి, దాన్ని నెత్తినపెట్టుకోవటం మొదలుపెట్టారు. చైనాకు పోయి దాంతో మరింత సాన్నిహిత్యానికి ప్రయత్నించారు. దేశానికి పనికొచ్చేదేదో, ప్రయోజనకరమైనదేదో గ్రహించి నిర్ణయాలు తీసుకోవటం మాని భారత్‌ను చీకాకు పెట్టడమే లక్ష్యంగా యూనస్ వ్యవహారశైలివుంది.ఎల్లకాలమూ ఇలాగే సాగిపోతుందనుకుంటే చెల్లదు. పాత ప్రభుత్వం పతనమై పది నెలలు దాటుతున్నా ప్రభుత్వం ఎన్నికల గురించి ఆలోచించదేమన్న ప్రశ్నలు మొదలయ్యాయి. 2026 మధ్య వరకూ ఎన్నికలు జరిపే ఉద్దేశం లేదన్నట్టు యూనస్ ప్రభుత్వం ఈమధ్య లీకులిస్తుండగా,బంగ్లా ఆర్మీ చీఫ్ వాకర్-ఉజ్-జమాన్ ఈ ఏడాది ఆఖరిలోగా ఎన్నికలు జరిగి తీరాలని నిర్దేశించారు. ప్రజాప్రభుత్వం అధికారంలోకొస్తే తాము తిరిగి బ్యారక్‌లకు వెళ్లిపోతామని ఒక సభలో మాట్లా డుతూ ఆయన ప్రకటించారు. సహజంగానే ఇది యూనస్‌కు మింగుడు పడలేదు. అలాగని ప్రభు త్వాన్ని నడపటం ఆయనకు చేతకావటం లేదు. ప్రభుత్వంలోని మత ఛాందసవర్గం, విద్యార్థి నాయకులు చెప్పినట్టల్లా చేస్తూ ఆయన ఇప్పటికే ప్రతిష్ఠ పోగొట్టుకున్నారు. షేక్ హసీనా నాయకత్వంలోని అవామీ లీగ్‌ను నిషేధిస్తూ తీసుకున్న నిర్ణయం ఆ బాపతే.బంగ్లా అధీనంలోవున్న సెయింట్ మార్టిన్స్ దీవి వ్యూహాత్మకంగా కీలకమైనది. బంగాళాఖాతంలో మన దేశం, మయన్మార్ కూడా దీనికి సమీపంగా ఉంటాయి. పదివేలమంది బంగ్లా పౌరులు నివసించే ఈ దీవిలో సైనిక స్థావరాన్ని ఏర్పాటు చేసుకోవాలని అమెరికా ఏనాటి నుంచో కలలుగంటున్నది. హిందూ మహా సముద్రంలో డీగో గార్షియా దీవిలో స్థావరం ఉన్నా, బంగాళాఖాతంలో లేని లోటు దాన్ని పీడిస్తోంది. ఈ దీవిపై అమెరికా మాత్రమే కాదు... చైనా కన్ను కూడా పడింది. మయన్మార్ సైతం వీలైతే దాన్ని గుప్పెట్లో పెట్టుకోవాలని చూస్తోంది. అంతర్జాతీయ సాగర చట్టాల ట్రిబ్యునల్ 2012లో ఈ దీవి బంగ్లాదేశ్‌కు చెందుతుందని, 12 నాటికల్ మైళ్ల మేర ప్రాంతం ఆ దేశానిదేనని తీర్పునిచ్చినా అడపా దడపా మయన్మార్‌తో సమస్యలు తప్పడం లేదు. ఆ దేశ సైన్యం అక్కడ మసిలే బంగ్లా పౌరులను అపహరించటం, కాల్పులు జరపటం రివాజుగా మారింది. దీన్ని అమెరికాకూ లేదా చైనాకూ అప్పగిస్తే మన దేశ భద్రతకు ముప్పు కలుగుతుంది.కానీ యూనస్ భారత్‌పై వ్యతిరేకతతో ఈ దీవిని అమెరికాకు అప్పగించాలనుకున్నారు. ఈ ప్రతిపాదనను కూడా బంగ్లా సైన్యం తీవ్రంగా వ్యతిరేకించింది. దేశ భవిష్యత్తును నిర్దేశించే ఇలాంటి కీలక నిర్ణయాలు ఎన్నికైన ప్రభుత్వానికే వదలాలని సూచించింది. అలాగే చిట్టగాంగ్-రఖినే కారిడార్ విషయంలోనూ సైన్యం పట్టుదలతో ఉంది. మయన్మార్‌లో సైనిక ముఠా ప్రభుత్వ దాడుల్లో చిక్కుకున్న రఖినే ప్రాంతానికి నిత్యావసరాలు, మందులు, ఆహారం అందించాలని ఐక్యరాజ్యసమితి పిలుపునిచ్చిన మాట వాస్తవం. అమెరికా సైతం ఈ కృషిలో పాలుపంచుకుంటామని తెలిపింది. అయితే ఈ మాటున కారిడార్ అనుపానులన్నీ అమెరికా తెలుసుకుంటుందన్నది బంగ్లా సైన్యం బెంగ.తన నిర్ణయాలను హసీనాయే కాదు... బీఎన్‌పీ నేత ఖలీదా జియా, సైన్యం, పౌర సమాజం తీవ్రంగా వ్యతిరేకించటంతో యూనస్‌కు ఎటూ పాలుపోలేదు. అందుకే రాజీనామా బెదిరింపులకు దిగారు. కానీ దానికెవరూ కంగారు పడిన దాఖలా లేకపోవటంతో వెనక్కి తగ్గారు. నిర్ణయాత్మకంగా వ్యవహరించటం చేతకాని తన వ్యవహారశైలితో బంగ్లాదేశ్‌ను ఏం చేద్దామనుకుంటున్నారో యూనస్ ఆలోచించుకోవాలి. నడమంత్రపు సిరిలా వచ్చిపడిన అధికారం అండతో దేశాన్ని భ్రష్టుపట్టించటం మానుకోవాలి. సాధ్యమైనంత త్వరగా ఎన్నికలు నిర్వహించటమే గౌరవప్రదమని గ్రహించాలి.

## ధాన్యం రవాణాకు వాహనాలు అందుబాటులో ఉంచాలి

మొదటిపేజీ తరువాయి

రైస్ మిల్లర్లు సహకరించని పక్షంలో ఇంటర్మీడియట్ గోదాములకు తరలించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్లు, అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఉత్తమ్ మాట్లాడారు. రైతులకు ధాన్యం చెల్లింపులు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేసిన 48 గంటల్లోగా పూర్తి చేస్తున్నామన్నారు.ధాన్యం కొనుగోలు అంశంపై ఎలాంటి వ్యతిరేక వార్తలొచ్చాయి విచారించి చర్యలు తీసుకోవాలని, తప్పుడు వార్తలొస్తే వెంటనే ఖండించాలని మంత్రి ఆదేశించారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ పైలట్ ప్రాజెక్టు కింద మండలంలో ఎంపిక చేసిన గ్రామాల్లో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్లలో 15 శాతం మాత్రమే నిర్మాణాలు ప్రారంభమయ్యాయని, మిగిలిన వాటిని వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.భూ భారతి చట్టం కింద పైలట్ మండలాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ప్రజల నుంచి వచ్చిన భూ సమస్యల దరఖాస్తులను పరిష్కరించి జూన్ 2న పట్టాలు పంపిణీ చేయాలన్నారు. వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ వానాకాలం పంట సాగుకు వ్యవసాయ శాఖ సన్నద్ధం కావాలని, విత్తనాలు, ఎరువుల కొరత రాకుండా కలెక్టర్‌లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రుతుపవనాలు వస్తున్న నేపథ్యంలో పెండింగ్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్లకు సీఎస్ కె.రామకృష్ణారావు సూచించారు.

## సూర్యాపేటలో శిశు విక్రయాల కలకలం.. 10 మంది చిన్నారుల స్వాధీనం

మొదటిపేజీ తరువాయి

చేసుకుంటూ సంతానం లేని తల్లిదండ్రుల వివరాలను సేకరించి శిశు విక్రయ ముఠా నుంచి అక్రమంగా దత్తత తీసుకొని విక్రయించే వారు. ఇలా మొత్తం 28 మంది చిన్నారులను విక్రయించినట్లు పోలీసుల విచారణలో తేలింది. ఇప్పటి వరకు ఉమ్మడి నల్గొండ జిల్లాలో విక్రయించిన 10 మంది చిన్నారులను (ఏడుగురు మగ, ముగ్గురు ఆడ శిశువులు) గుర్తించి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆ చిన్నారులంతా మూడేళ్లలోపు వారే.

**వెలుగు చూసింది ఇలా..**

పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు అక్రమంగా శిశువును దత్తత తీసుకున్న టేకుమట్లకు చెందిన అంజయ్య, నాగయ్యను బుధవారం ఉదయం అదుపులోకి తీసుకొని విచారించడంతో ఈ ముఠా గుట్టు రట్టైంది వీరిచ్చిన సమాచారం ఆధారంగా సూర్యాపేటకు చెందిన కోడిగుడ్ల వ్యాపారులు నక్క యాదగిరి, ఉమారాణి దంపతులను అదుపులోకి తీసుకున్నారు. ఈ బృందం సభ్యులంతా మరో అక్రమ రవాణా విషయమై చర్చించేందుకు సూర్యాపేట హైటెక్ బస్టాండులో ఉన్నట్లు పోలీసులకు వాంగ్మూలం ఇచ్చారు. అప్రమత్తమైన పోలీసులు వెంటనే హైటెక్ బస్టాండుకు చేరుకొని మిగిలిన వారందరినీ అరెస్టు చేశారు. అరెస్టైన వారిలో విజయవాడకు చెందిన కోరె నాగేంద్రకుమార్ (ఎ3), రమా లక్ష్మి (ఏ4), పిల్ల పావణి (ఏ5), గరికముక్కు విజయలక్ష్మి (ఏ6), అముదాలపల్లి సత్యమణి (ఏ7), అచ్చంపేటకు చెందిన ముడావత్ రాజు (సి8), హైదరాబాద్ ఉప్పల్‌కు చెందిన ఐత శోభారాణి (ఏ9), రాజస్థాన్ రాష్ట్రం ఉదయ్‌పూర్ జిల్లా సలుంబార్ గ్రామానికి చెందిన ఖాన్ షహీనా (ఏ10), హైదరాబాద్ తిరుమలగిరికి చెందిన ఎం.డి షహనా (ఏ11), అచ్చంపేటకు చెందిన సబావత్ శ్రీనివాస్ (ఏ12), హైదరాబాద్ హైటెక్ సిటీ ప్రాంతానికి చెందిన ఏర్పుల సునీత (ఏ13) ఉన్నారు. వీరిలో గరికముక్కు విజయలక్ష్మిపై గతంలో ఇదే తరహాలో మునగాల, జనగాం, ఏలూరు వన్ టౌన్, మంగళగిరి రాణాల్లో, ముదావత్ రాజు, ఐత శోభారాణిపై హైదరాబాద్‌లోని మేడిపల్లి, ముంబయి సీఐడీ రాణాల్లో, ఖాన్ షహీనా, ఎం.డి. షహనాపై ముంబయిలో శిశు విక్రయ కేసులు నమోదైనట్టు విచారణలో తేలిందని ఎస్పీ వివరించారు. ఈ కేసులో మిగిలిన నిందితులను అరెస్టు చేసేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలీసులు స్వాధీనం చేసుకున్న చిన్నారులను నల్గొండలోని బాలల సంరక్షణ కేంద్రానికి అప్పగించారు.

## ముప్పై ఏళ్ల పోరాటానికి దక్కిన గుర్తింపు

మొదటిపేజీ తరువాయి

పద్మశ్రీ పురస్కారం ఉద్యమానికి దక్కిన అభినందనలు. వ్యక్తిగతంగా నా పేరుతో పద్మశ్రీ వచ్చినా.. ఇది ఉద్యమకారులందరికి దక్కిన గౌరవం. సమాజంలో అన్ని వర్గాల అండదండలతోనే ఉద్యమం సాధ్యమయింది. 1994లో ఉద్యమం మొదలైంది, ఎమ్మార్పీఎస్‌ది ముప్పై ఏళ్ల పోరాటం. సుప్రీంకోర్టు సైతం ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ఉద్యమ లక్ష్యం నెరవేరింది, కేంద్రం గుర్తింపు కూడా ఇచ్చింది. పద్మశ్రీ అవార్డును గౌరవంగానే కాదు బాధ్యతగా ఫీల్ అవుతున్నాం. ఇంకా పరిష్కారం కాని సమస్యల కోసం భవిష్యత్ ప్రయాణం ఉంటు-ంది. చట్టసభల్లో పరిష్కారం కావాల్సిన సమస్యలు ఉన్నాయి. రాజకీయాల్లోకి వచ్చినా కండువా మారదు. రాజకీయ చైతన్యం కోసం కూడా సిద్ధం అవుతాం. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీతోనే మాదిగలకు అన్యాయం జరిగింది. ఏపీలో చంద్రబాబు నాయుడు మాదిగలకు ప్రాతినిధ్యం పెంచారు' అని మందకృష్ణ మాదిగ అన్నారు.

## దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉంది

మొదటిపేజీ తరువాయి

వాళ్లింట్లో ఎన్నికల్లో ఓడిపోతే ఆర్నెల్లు తిరగకుండానే ఇంకో ఉద్యోగం ఇచ్చుకున్నారు. కానీ మీకు మాత్రం ఉద్యోగాలు రాకుండా అడ్డుకుంటున్నారు. అలాంటి వారు మీకు ఎదురైతే ప్రశ్నించండి. మొదటి పాతికేళ్ల వయసు వరకు బాగా చదువుకుంటేనే మీరు మీ జీవితంలో రాణిస్తారు. తప్పుదారి పడితే కన్న తల్లిదండ్రులు తలదించుకునే పరిస్థితి ఉంటుంది. అలాంటి పరిస్థితులు ఎప్పుడూ తెచ్చుకోవద్దు.

కష్టపడండి.. సెల్ఫ్ కాన్ఫిడెన్స్ తో రాణించి తల్లిదండ్రులకే కాదు.. రాష్ట్రానికి గర్వకారణంగా నిలవాలి. వందేళ్ల ఉస్మానియా చరిత్రలో తొలిసారిగా దళితుడిని నియమించిన ఘనత ఈ ప్రభుత్వానిది. విద్యా కమిషన్ చైర్మన్ గా ఆకునూరి మురళిని నియమించాం. అసెంబ్లీ స్పీకర్ గా గడ్డం ప్రసాద్ కుమార్ ను ప్రజా ప్రభుత్వంలో ఎంపిక చేసుకున్నాం. వీళ్ళందరికీ కేవలం కులం ప్రాతిపదికన గుర్తింపు రాలేదు. చదువుకున్నారు కాబట్టే వారికి గుర్తింపు వచ్చింది. దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉంది. అన్ని రంగాల్లో మీరు రాణించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా' అని సీఎం రేవంత్ పేర్కొన్నారు.

## ఎన్ని కుట్రలు సృష్టించినా వాస్తవమే నిలుస్తుంది: కేటీఆర్

మొదటిపేజీ తరువాయి

కేసీఆర్ గారికి పేరొస్తుందనే రాజకీయ కక్షతో ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు అయిన కాళేశ్వరంను పక్కనపెట్టి సీఎం రేవంత్ క్షమించరాని పాపం చేశారు. ఇప్పటికే ముఖ్యమంత్రి నిర్వాకం వల్ల ఏడాదిన్నరగా రాష్ట్రంలోని లక్షలాది ఎకరాల్లో పంటలు ఎండగొట్టి, 500 మందికి పైగా అన్నదాతలు ఆత్మహత్యలకు కారణమయ్యారు.

పోలవరం ప్రాజెక్టులో డయాఫ్రం వాల్ కొట్టుకుపోయినా శరవేగంగా పునరుద్ధరించిన సంగతి మరిచిపోయి, మేడిగడ్డ విషయంలో మాత్రం 18 నెలలుగా మొత్తం ప్రాజెక్టునే కోల్డ్ స్టోరేజీలోకి నెట్టడం అత్యంత దుర్మార్గం. నాడు అసెంబ్లీ ఎన్నికల వేళ బీఆర్ఎస్‌పై బురదజల్లేందుకు కుట్రలు చేసిన కాంగ్రెస్-బీజేపీ, ఇటీవల బీఆర్ఎస్ రజతోత్సవ సభను దెబ్బతీయాలన్న కుతంత్రాలతోనే తుది నివేదిక పేరిట నయా డ్రామాకు తెరతీశారు.

ప్రాజెక్టు ప్రణాళికల నుంచి నిర్మాణ నాణ్యత వరకూ అడుగడుగునా ఎక్కడా రాజీ పడకుండా కట్టిన ప్రాజెక్టుపై బురదజల్లడం మాని, ఇకనైనా ఎల్ అండ్ టీ అభ్యంతరాలకు ప్రభుత్వం, ఎన్డీఎస్ఏ సమాధానం చెప్పాలి. ఎన్డీఎస్ఏ వాదనలన్నీ తప్పుల తడక అని తేలిపోయిన నేపథ్యంలో.. దీన్ని కుంటిసాకుగా చూపి దాటవేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర రైతులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలి.

ఇకనైనా పోలవరం తరహాలో పునరుద్ధరణ చర్యలు చేపట్టి తెలంగాణ రైతుల సాగునీటి కష్టాలను తీర్చాలి. లేకపోతే అన్నదాతల ఆగ్రహానికి ముఖ్యమంత్రితోపాటు కాంగ్రెస్-బీజేపీల కుట్ర రాజకీయాలకు తెలంగాణ రైతులు తగిన గుణపాఠం చెప్పడం ఖాయం' అంటూ హెచ్చరించారు.

## శానిటేషన్ సిబ్బందిని తొలగింపు


### కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై కవిత మండిపాటు

మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలోని 240 గురుకుల విద్యాసంస్థలలో అసిస్టెంట్ కేర్ టేకర్‌లను తొలగించి వారు చేసే వార్డెన్ పనులను పిల్లలతో చేయించాలని చెప్తున్నారు. ఇప్పటివరకు వార్డెన్లే అన్ని రకాల నిర్వహణలు చూసుకున్నా పిల్లలు కమిటీ-గా ఏర్పడి క్వాలిటీ-చెక్ చేసుకునేవారు. కానీ ఇకపై పిల్లలే వంటశాల నిర్వహణ మరియు మెస్ పనులు కూడా చేయవలసి వస్తుందన్నారు. శ్రమను గౌరవించడం నేర్పడం వేరు, విద్యార్థులతో వెట్టిచాకిరి చేయించడం వేరు. అసలు మొత్తంగా శానిటేషన్ వర్కర్స్‌ను తొలగించి ఆ పనులు పిల్లలతో రెగ్యులర్‌గా చేయించడం నేరమని కవిత పేర్కొన్నారు. ఇక్కడ ఆడియోలో వర్షిని గారు చెప్పిన దాంట్లోనే సమాధానం ఉంది. బోర్డు తుడవడం టాయిలెట్ కడగడం ఒకటి కాదు. మేడం గారి పిల్లలు చదువుకునే చోట అందరూ వాడే టాయిలెట్లను వీరు క్లీన్ చేయగలరా. అది కూడా రెగ్యులర్‌గా. సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్‌లో చదివే పిల్లలు ఏమైనా పోష్ బ్యాక్ గ్రౌండ్ నుండి వచ్చారా? వెళ్లి కూర్చోగానే టేబుల్ పైకి ఫుడ్ రాదు అనడం.. ఎందుకు ఇలాంటి పనులు చేయరు చేయాల్సిందే అని ఒక ఐఏఎస్ అనడం దుర్మార్గం. ఈ వివక్షల నుండి తప్పించడానికే కదా ఈ పిల్లలకు సాంఘిక సంక్షేమ హాస్టల్స్ ఏర్పాటు-చేయించి చదివించేది. ఇది డిగ్నిటీ- ఆఫ్ లేబర్ నేర్పడం కాదు. కుల వివక్ష, శ్రమ దోపిడీ మాత్రమే అని కవిత అన్నారు. దీంతో పాటు- 240 మంది అసిస్టెంట్ కేర్ టేకర్‌లను తొలగించడం కూడా. గతంలో లాగానే పిల్లలు క్వాలిటీ మాత్రమే తనిఖీ చేసుకునే ఏర్పాటు- ఉండాలి. అంతే కానీ పిల్లలతో పూర్తిస్థాయి వార్డెన్, శానిటేషన్ వర్కర్స్ చేయించే పని చేయించడం కరెక్ట్ కాదు. నలుగురు శానిటేషన్ వర్కర్స్ ఒక వార్డెన్ మొత్తంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సాంఘిక సంక్షేమ గురుకులాలలో కలిపి 1200 మంది ఉద్యోగులను తొలగించడం అన్యాయం. ఒకవైపు ఉద్యోగాలు కల్పిస్తామని కల్లబొల్లి కబుర్లు చెప్పడం మరోవైపు అత్యవసరమైన చోట వారిని తొలగించి ఆ పని భారం విద్యార్థుల మీద ఉంచడం తప్పు అని కవిత పేర్కొన్నారు. పోష్ పిల్లలు కాకపోయినా అందరూ పిల్లలు సమాజం దృష్టిలో, ప్రభుత్వం దృష్టిలో సమానమే అన్న సంకేతాలను పంపాల్సిన గురుకుల పాఠశాలలు వివక్ష కేంద్రాలుగా

## ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలి

**- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య**




**పినపాక (మన వెలుగు) మే 28 :**

అశ్వాపురం : నెల రోజుల్లో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండి సైనికులా పని చేయాలని,సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య పిలుపు నిచ్చారు. బుధవారం రోజున సిపిఐ కార్యాల యంలో మండల కార్యవర్గ కౌన్సిల్ సమావేశం తోట వెంకట నరసయ్య అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ, మండలంలో ఉన్న శాఖ సమావేశాలు ఘనంగా నిర్వహించుకోవాలని, అలాగే వచ్చేనెల 22వ తారీకు ఆదివారం న జరిగే సిపిఐ మండల మహాసభ లను జయప్రదం చేయాలని, అలాగే అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు, కేటాయించా లని, అలాగే రాజీవ యువ వికాస్ ప్రభుత్వ పథకం ద్వారా సివిల్ స్కోర్ తో సంబంధం లేకుండా పేదలందరికీ రాజీవ యువ వికాస్ పథకం అందచేయాలని చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పినపాక నియోజకవర్గం కార్యదర్శి సైరెడ్డి పుల్లారెడ్డి,మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి, మున్నా లక్ష్మి కుమారి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, కమటం వెంకటేశ్వరరావు, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి అనంతనేని సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ వ్యాప్తంగా ఒకే ఎన్నిక నిర్వహించాలని మేధావులు కోరడం హర్షనీయం







**- ఒకే దేశం- ఒకే ఎన్నిక బీజేపీ జాతీయ నాయకులు అవనీకాంత్ పాండే**

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 28 :**
దేశ వ్యాప్తంగా ఒకే ఎన్నిక నిర్వహించాలని మేధావులు కోరడం హర్షనీయమని బీజేపీ జాతీయ నాయకులు అవనీకాంత్ పాండే అన్నారు. నిజామాబాద్ లో స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో ఆ "ఒకే దేశం – ఒకే ఎన్నిక" అంశంపై మేధావులతో బుధవారం అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం బీజేపీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి అధ్యక్షతన, ప్రోగ్రాం కన్వీనర్ పోతానకార్ లక్ష్మి నారాయణ నేత్రాత్వంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జాతీయ నేత అవనీకాంత్ పాండే, జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి హాజరై మాట్లాడారు. అవనీకాంత్ పాండే మాట్లాడుతూ "ఈ దేశంలో ఎన్నికలు ఎక్కువసార్లు జరగడం వల్ల పరిపాలనలో అంతరాయాలు ఏర్పడుతున్నాయి.
ప్రధాని మోదీ నాయకత్వంలో ఎన్నికల విధానంలో సమగ్ర సంస్కరణల దిశగా బీజేపీ ముందడుగు వేస్తోంది. ఒకేసారి ఎన్నికలు జరిగితే సమయం, ధనం, శక్తి అన్నింటినీ ??? చేయవచ్చు."మేధావులు మీ ఆలోచనలు ఆచరణ చేయాలనీ సంకల్పం తో ప్రతి రాష్ట్రం లో జిల్లాల్లో, మండలంలో సమావేశాలు నిర్వహించి ప్రజలకు అవగాహనా కలిపిస్తున్నాం. ఈ సంస్కరణ దేశానికి కాదు ప్రజా సౌమ్యానికి అభివృధికి మేలు చేసే మార్గం. ఒకే సారి దేశంలో ఎన్నికలు జరుగుతే పరిపాలన సిరత్వం విధానాలు అమలులో వేగం అభివృద్ధి లో స్పష్టత లభిస్తుంది.. దీనికి మద్దతూ ఇచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాతెలుపుతున్నామని" అన్నారు.జాతీయ పసుపు బోర్డు చేర్మెన్ పల్లె గంగారెడ్డి మాట్లాడుతూ..దేశ అభివృద్ధిలో ప్రజాస్వామ్య వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుంది. అయితే అదే ప్రజాస్వామ్యం మరింత బలపడాలంటే పద్ధతుల్లో మార్పు అవసరం. 'ఒకే దేశం ఒకే ఎన్నిక' వంటి సంస్కరణలు దీర్ఘకాల ప్రయోజనాలను ఇస్తాయి. వరుసగా జరిగే ఎన్నికల వల్ల పాలనలో ఆటంకం ప్రజా దాన వ్యయం అధికారుల దుర్వినియోగం జరుగుతుంది అన్నారు. జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి మాట్లాడుతూ..భారతదేశాన్ని ముందుకు తీసుకెళ్లే దిశగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రతిపాదించిన 'ఒకే దేశం – ఒకే ఎన్నిక' భావనకు బీజేపీ పూర్తిగా మద్దతు ఇస్తోంది. ఎన్నికల ఖర్చులు తగ్గించుకోవడం, పరిపాలనలో సమగ్రత తీసుకురావడం, ప్రజాప్రతి నిధులపై నైతిక బాధ్యత పెంచడం వంటి ఈ లక్ష్యాలు పద్ధతిలో సాధ్యమవుతాయి. ప్రతి ఐదేళ్లకో సారి దేశం మొత్తానికి ఒకేసారి ఎన్నికలు జరిగితే, ప్రజలకు నష్టమేమీ ఉండదు కానీ ప్రయోజ నాలే ఎక్కువగా ఉంటాయి. గ్రామస్థాయిలోంచి జాతీయస్థాయి వరకు అన్ని స్థాయిల్లో ఒకేసారి ఎన్నికలు జరగాలన్న దీన్ని నిజం చేయడం కోసం బీజేపీ కార్యకర్తలం దరూ ప్రజల్లోకి వెళ్లి అవగాహన కల్పించాలి. నిజామాబాద్ జిల్లాలో ఇదే అంశంపై మండల, డివిజన్ స్థాయిల్లో సమావేశాలు, ఇంటి ఇంటికి ప్రచారం, సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేస్తాం.
ప్రతి పౌరుడికి ఈ భావన అర్థమ య్యేలా బీజేపీ బాధ్యతగా పని చేస్తుంది" అని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గోపిడి స్రవంతి రెడ్డి, ప్రోగ్రాం కో కన్వీనర్ కంచెట్టి గంగాధర్,జిల్లా ప్రధాన కార్యదర్శి న్యాలం రాజు, జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మి నారాయణ, కొండా ఆశన్న, రనదీష్, మేధావులు, నగర పుర ప్రముఖులు కుల సంఘాల పెద్దలు పాల్గొన్నారు .

# రాజీవ్ యువ వికాసం లబ్దిదారులకు జూన్ 2న మంజూరీ పత్రాలు





**- మొదటగా రూ. 50 వేలు, రూ. లక్ష లోపు కేటగిరీల వారికి అందజేత**

**- లబ్ధిదారులు యూనిట్లు స్థాపించి ఆర్థిక పురోగతి సాధించేలా పర్యవేక్షణ**

**- కలెక్టర్లతో వీ.సీలో డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క వెల్లడి**

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 28 :**
యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం కింద ఎంపికైన లబ్దిదారులకు రాష్ట్ర అవతరణ దినోత్సవమైన జూన్ 2న మంజూరీ పత్రాలు (ప్రొసీడిం గ్స్) అందజేయడం జరుగుతుందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావులతో కలిసి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క జిల్లా కలెక్టర్లతో బుధవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాజీవ్ యువ వికాసం పథకంపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కేటగిరీలను కలుపుకుని రాజీవ్ యువ వికాసం పథకానికి 1623764 దరఖాస్తులు వచ్చా యని అన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఎంపిక చేసిన లబ్దిదారులకు జూన్ 02 వ తేదీ నుండి మంజూరీ పత్రాలు అందజేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించా రు. జూన్ మాసంలో రూ. 50 వేలు, రూ. లక్ష లోపు సబ్సిడీ రుణ కేటగిరీలలోని సుమారు 85 వేల మంది లబ్దిదారులకు మొదటగా మంజూరీలు తెలుపడం జరుగుతుందని అన్నారు. అన్ని జిల్లాలలో అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా మంజూరీ ప్రత్రాల పంపిణీకి ఏర్పాట్లు చేయాలని కలెక్టర్లకు సూచించారు. మంజూరీలు తెలుపబడిన లబ్దిదారులకు జూన్ 10 నుండి 15వ తేదీ వరకు యూనిట్ల స్థాపన, నిర్వహణ, మార్కెటింగ్, తదితర అంశాలపై శిక్షణ ఉంటుందని తెలిపారు. జూన్ 16 నుండి 20 వ తేదీ వరకు సబ్సిడీ మొత్తాలను విడుదల చేస్తారని, 21 నుండి 30 వ తేదీ వరకు యూనిట్ల గ్రౌండింగ్ జరిగేలా పర్యవేక్షణ చేయాలని సూచించా రు. ఈ షెడ్యూల్ ను అనుసరిస్తూ జులై మాసంలో లక్ష నుండి రెండు లక్షల రూపాయల లోపు కేటగిరీకి చెందిన సుమారు లక్ష మంది లబ్దిదారులకు, ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ మాసాలలో రెండు లక్షల నుండి 4 లక్షల కేటగిరీకి చెందిన మరో మూడు లక్షల పైచిలుకు మంది లబ్దిదారులకు మంజూరీలు తెలుపడం జరుగుతుందని వివరించారు. ఐదు విడతలలో ఐదు లక్షల మంది లబ్దిదారులకు రాజీవ్ యువ వికాసం పథకం కింద ప్రభుత్వం సబ్సిడీ రూపంలో 6260 కోట్ల రూపాయలను, బ్యాంకు లింకేజీ కింద 1667 కోట్ల రూపాయలను కలుపుకుని సుమారు 8 వేల కోట్ల రూపాయ లను వెచ్చిస్తోందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి లబ్దిదారుడు తప్పనిసరిగా యూనిట్లను స్థాపించుకుని ఆర్థిక పురోగతి సాధించేలా పక్కా ప్రణాళికతో వ్యవహరించాలని సూచించారు. స్థానిక పరిస్థితులు, మార్కెట్ అవసరాలకు అనుగు ణంగా లబ్దిదారులు యూనిట్లు ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహిం చాలని హితవు పలికారు. మంజూరు చేసిన యూనిట్ల స్థాపన అనంతరం వాటి పనితీరు, నిర్వహణ తీరుతెన్నులను పర్య వేక్షించేందుకు జిల్లాలో మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయాలని అన్నారు. మే 29, 30 తేదీలలో జరిగే ఇంచార్జి మంత్రుల సమావేశాలలో రాజీవ్ యువ వికాసం పై చర్చించి తుది జాబితా ఆమోదం చేయాలని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, రాజీవ్ యువ వికాసం పథకం నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, లబ్దిదారులు ఎవరూ ఆందోళన పడాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రస్తుతం ఎంపిక చేసే లబ్దిదారులకు పూర్తి అవగాహన కల్పించిన తర్వాత యూనిట్ గ్రౌండింగ్ పై దృష్టి పెట్టాలని అన్నారు. ప్రభుత్వం వెచ్చించే నిధులు పూర్తి స్థాయిలో సద్వినియోగం కావాలని, ఒక ప్రాంతంలో ఒకే తరహా యూనిట్లు ఎక్కువ సంఖ్యలో స్థాపించినట్లైతే లబ్దిదారుల మధ్య పోటీ విపరీతం గా నెలకొనే అవకాశం ఉన్నందున వేర్వేరు యూనిట్లు నెలకొల్పేలా చూడాలన్నారు. ఇటుకల తయారీ, సెంట్రింగ్ వంటి వాటికి ముందుకు వచ్చే వారికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ అంకిత్, లీడ్ బ్యాంకు మేనేజర్ అశోక చౌహాన్, ఎస్సీ కార్పొరేషన్ ఈ.డీ రమేష్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి నాగూరావు, బీసీ సంక్షేమ శాఖ సహాయ అధికారి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుజాతికి పండగల నందమూరి తారక రామారావు 102 వ జయంతి





**కుత్బుల్లాపూర్ (మన వెలుగు) మే 28 :**
నందమూరి తారక రామారావు జయంతికన్నుల పండుగల జరుపుకున్న కుత్బుల్లాపూర్ బహుదూర్పల్లి కమ్మ సంఘం యుగపురుషుడు, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, తెలుగు వారి ఆరాధ్య దైవం, తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు, సంక్షేమానికి కొత్త బాట చూపిన సంఘ సంస్కర్త, 'అన్న' నందమూరి తారక రామారావు 102వ జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పిచి శుభాకాంక్షలు తెలియజేశారు.
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ బహుదూర్ పల్లి కూడలి వద్ద కమ్మ సంఘం తరపున నందమూరి తారకరామారావు జయంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి మాట్లాతూ పేద ప్రజలకు కూడు, గూడు, గుడ్డ అనే మూడు అవసరాలను తీర్చడమే తన జీవితాశయంగా భావించిన ధీరోదాత్తుడు అన్న ఎన్టీఆర్. 'సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు' అనే నినాదంతో ప్రజాస్వామ్యానికి కొత్త అర్థం చెప్పిన దార్శనికుడు ఎన్టీఆర్ అన్నగా ఆడబిడ్డలకు ఆస్తి హక్కు ఇచ్చినా, మండల వ్యవస్థతో పాలనారంగాన్ని ప్రజల వద్దకు తీసుకెళ్లినా, పక్కా ఇళ్ల నిర్మాణంతో పేదలకు అండగా నిలిచినా, కిలో రెండు రూపాయలకే బియ్యాన్ని అందించి పేదల ఆకలి తీర్చినా ఏది చేసినా ఆయన మనసులో ఉన్నది ఒక్కటే%ొ% "నా తెలుగు జాతి సగౌరవంగా తలెత్తుకు నిలబడాలి" అనే సంకల్పమే. చరిత్రలో స్థానం సంపాదించుకోవడం కాదు చరిత్రనే సృష్టించిన చిరస్మరణీయుడు అన్న ఎన్టీఆర్. ఈనాటికీ తెలుగుదేశం ఉజ్వలంగా ప్రకాశిస్తున్నదంటే అది ఆయన ఆశీర్వాదబలమే. ఆ మహనీయుడి సంకల్పాన్ని నెరవేర్చేందుకు అహర్నిశలూ కష్టపడుతూనే ఉన్నాం సమసమాజాన్ని సాధించే దిశగా సాగుతున్నాం.ఒకే వ్యక్తి రెండు రంగాల్లో రారాజుగా రాణించడం చరిత్రల్లో చూడలేదు.తెలుగు సినీచరిత్రలో ఎవరెస్టుగా ఎన్టీఆర్ ఎదిగారు నీతి నిజాయతీ, పట్టుదల ఎన్టీఆర్ ఆయుధాలు ఆత్మగౌరవం, ఆత్మాభిమానాన్ని వీడని నాయకుడు 33 ఏళ్లు వెండితెరకు 13 ఏళ్లు రాజకీయాల్లో అద్వితీయ చరిత్ర సృష్టించారు ఎన్టీఆర్ అంటే పేదవాడికి భరోసా రైతులకు నేస్తం అన్ని వర్గాలు కీర్తించే ఏకైక నాయకుడు ఎన్టీఆర్.అధికారం అంటే బాధ్యత పదవి అంటే సేవ అని నిరూపించారు ఎన్టీఆర్.అనితరసాధ్యమైన ఎన్నో పనులు చేసిన అన్న నందమూరి తారకరామారావు కు మరొక్కమారు ఘన నివాళి అర్పిస్తున్నాను అని కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి తెలియజేశారు.కమ్మ సంఘం అమోఘం నరదేందర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు, అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ కోసం కష్టపడే వారికే ప్రాధాన్యత



**- స్థానిక ఎన్నికల్లో బీజేపీ యే మన ప్రత్యర్థి**

**- ఎమెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్**

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 28 :**
కాంగ్రెస్ కోసం 2017 కంటే ముందునుంచి కష్టపడి పనిచే సిన వారికి పార్టీ తగిన ప్రాధాన్యత ఉంటుందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి, పార్టీ జిల్లా పరిశీలకులు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, ఎస్టీ కార్పోరేషన్ ఛైర్మన్ కే.తిరుపతి పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికల నిర్వహణపై బుధవారం డిచ్‌పల్లి మండలంలోని అమృతాగార్డెన్స్ లో డిచ్‌పల్లి, మోపాల్, నిజామాబాద్ రూరల్, జక్రాన్‌పల్లి మండలాల కార్యకర్తలకు, ధర్పల్లి మండల కేంద్రంలో ధర్పల్లి, సిరికొండ, ఇందల్వాయి మండలాల కాంగ్రెస్ కార్యకర్తలకు వారు దిశానిర్దేనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ శ్రేణులు కలిసి కట్టుగా పనిచేయలన్నారు. వారం లోపు గ్రామ, మండల కమిటీలకు అభ్యర్థుల పేర్లు ఎంపిక చేసి చేసి తమకు అందించాలన్నారు. పార్టీకోసం కష్టపడే వారికి అండగా ఉంటామని అదే సమయంలో పార్టీ కి నష్టం చేసే వారు ఎంతటి వారైన చర్యలు తీసుకునేందుకు వెనకాడబోమని హెచ్చరించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ యే మన ప్రత్యర్థి అని , బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల అభ్యర్థులను ఓడించాలంటే కాంగ్రెస్ కార్యకర్తలు ఐకమత్యంగా ఉండాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. అధికారంలో ఉండగానే తాను ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశానని, ఎన్నో ఎదురుదెబ్బలు తిని ఇప్పుడు ఎమ్మెల్యేగా మీ ముందున్నానని భూపతిరెడ్డి అన్నారు. కార్యకర్తల కష్టం తనకు తెలుసునని, పార్టీ విధానంలో భాగంగా నే కొత్తవారిని చేర్చుకున్నామన్నారు. పార్టీ కోసం ముందునుంచి ఎవరూ కష్టపడుతున్నారో తనకు తెలుసునని, ఎవరూ అందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. బీఆర్ఎస్ పార్టీ కుటుంబ కలహాలతో కనుమరుగు కానుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. జిల్లాలో నిజామాబాద్ రూరల్ నియోజవకవర్గం అన్ని రంగాల్లో ముందుండి, ఆదర్శనియోజకవర్గంగా రూపుదిద్దు కుంటుం దన్నారు. కష్టపడి పని చేసే కార్యకర్తలకు తగిన గుర్తింపు తప్పక లభిస్తుందని అందకు తానే ఉదహరణ అని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ తెలిపారు. రూరల్ నియోజకవర్గం కాంగ్రెస్ లో గొడవలు ఉంటే అంతర్గతంగా చర్చించుకోవాలని లేదంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. పార్టీ కన్నతల్లి వంటిది.. ఎన్ని పనులున్నా పార్టీ కోసం పని చేసే వారికే పదవులు ఇస్తారని, సమావేశాలకు రాని వారిని పక్కన పెడతామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను కార్యకర్తలు ప్రజలకు వివరించి వారిని చైతన్యం చేయాలని సూచించారు. కొత్త, పాత అనే విబేధాలను పక్కన బెట్టి అందరూ కలిసికట్టుగా ఉండి స్తానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ జెండాను ఎగురవేయాలని ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఛైర్మన్ తాహెర్ బిన్ హందాన్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కాటిపల్లి నగేష్‌రెడ్డి, పీసీసీ డెలిగేట్ శేఖర్‌గౌడ్, ఏఎంసీ ఛైర్మన్ ముప్పగంగారెడ్డి, డీసీఎంఎస్ ఛైర్మన్ తారాచంద్ నాయక్, మాజీ ఛైర్మన్ మునిపల్లి సాయిరెడ్డి, కాంగ్రెస్ 7 మండలాల పార్టీ అధ్యక్షులు అమృతాపూర్ గంగాదర్, సాయరెడ్డి, చిన్నారెడ్డి, ఎల్లయ్య, బాలరాజ్, నవీన్‌గౌడ్, గంగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొలసాని శ్రీనివాస్, యాదగిరి, నర్సయ్య, సొసైటీ ఛైర్మన్లు, ఏడు మండలాల కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శభాష్ డ్రైవరన్న అంటూ అభినందనల వెల్లువ

**పినపాక (మన వెలుగు) మే 28 :**
మణుగూరు : ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న ప్యాసింజర్ పోగొట్టుకున్న 1,00000 లక్ష రూపాయలను డిపోలో అప్పగించిన డ్రైవర్ మహేష్. మణుగూరు డిపోలో డ్రైవర్ గా పనిచేస్తున్న ఇల్లటూరి మహేష్ మంగళవారం మణుగూరు నుండి అమలాపురం డ్యూటీకి వెళ్లి తిరిగి మణుగూరు డిపో కి బయలుదేరి వస్తున్న క్రమంలో బస్సులో ప్రయాణిస్తున్న అశ్వరావుపేటకు చెందిన ప్యాసింజర్ లక్ష రూపా యలు నగదు ఉన్నటువంటి పర్సు బస్సులో పడిపోవడంతో, ఈ విషయాన్ని బాధితుడు ఆర్టీసీ అధికారులకు తెలియజేయడంతో మహేష్ బస్సులో తనిఖీ చేయగా దొరికిన పర్సును గమనించిన డ్రైవర్ మహేష్ దానిలో లక్ష రూపాయలు నగదు ఉండడంతో వాటిని మణుగూరు డిపోసెక్యూ రిటీ అధికారులకు అప్పగించాడు. బుధవారం ఉదయం బాధితుడికి లక్ష రూపాయలు




అందజేసిన ఆర్టీసీ అధికారులు. పోగొట్టుకున్న లక్ష రూపాయలను తిరిగి ప్యాసింజర్ కు అందజేసిన డ్రైవర్ మహేష్ , డ్రైవర్ మహేష్ ని ఆర్టీసీ సిబ్బంది తోపాటు ప్రతి ఒక్కరు సుభాష్ మహేష్ అంటూ అభినందిస్తు న్నారు.

# నూతన నేరన్యాయ చట్టాల మీద అవగాహన కలిగి ఉండాలి

**- నూతన నేర న్యాయ చట్టాల మీద మీడియా ప్రతినిధులకు అవగాహన కార్యక్రమం**

**- పోలీస్ కమీషనర్ సాయి చైతన్య**

నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 28 :





నిజామాబాద్ పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జులై 1, 2024 నుండి కొత్తగా ప్రవేశపెట్టిన చట్టాలపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, పాత చట్టాలాను సవరించి మూడు కొత్త చట్టాలను రూపొందిచారని, కొత్త చట్టాల ద్వారా వెంటనే ప్రజలకు న్యాయం జరుగుతుందని ఇప్పటి వరకు అమలులో ఉన్న పాత చట్టాలు ఐ.పి.సి మరియు సి.ఆర్.పి.సి చట్టాలు రద్దయ్యాయని వీటి స్థానంలో
భారతీయ న్యాయ సంహిత
భారతీయ నాగరిక్ సురక్ష సంహిత
భారతీయ సాక్ష్యా అధినియం
చట్టాలు అమలులోకి వచ్చాయని ఈ కొత్త చట్టాలపై అవగాహన కల్పించేందుకు నిజామాబాద్ జర్నలిస్టులతో అవగాహన కల్పించి చట్టాల గురించి ప్రజలకు తెలియ జేయాలనివివరించారు. ప్రస్తుతం ఉన్న యుగంలో నూతన చట్టాలపై జాగ్రత్త పడాల్సిన అవసరం ఉంది, జనరల్ వ్రాసే వార్తలకు, క్రైమ్ వార్తలకు చాలా తేడాగా ఉంటుంది అయితే క్రైమ్ వార్తల విషయంలో తప్పనిసరిగా పలు సూచనలు జాగ్రత్తలు పాటించాలి. మైనర్లకు సంబంధించిన కేసులలో వారి పేర్లు కుటుంబ సభ్యుల వివరాలు ఎలాంటివైనా రాయకూడదని సూచించారు. తప్పనిసరిగా సంబంధిత అధికారి వివరణ తీసుకొని వార్తను ప్రచూరించాలి. తెలిసి చేసిన తెలియక చేసిన తప్పు కు శిక్ష తప్పనిసరిగా అమలవుతుందన్నారు. సోషల్ మీడియాలో ఏవైనా ఫోటోలు గాని వీడియోలు గాని పోస్టుచేసే ముందు ఎవరిదైతే వీడియో, ఫోటోలు తీసుకుంటున్నాము వారి అనుమతి తప్పని సరిగా ఉండాలన్నారు. ప్రస్తుతం ఎ.ఐ యుగంలో ఉన్నందున ఉన్నది లేనట్టుగా మన ముందు చూపించవచ్చు, కానీ అది కరెక్టా కాదా అనేది ఒకసారి క్రాస్ చెక్ చేసుకున్న తరువాతే ప్రచూరిస్తే బాగుంటుంది అన్నారు. ప్రస్తుతం ఉన్న సమాజంలో టెక్నాలజీని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలి కానీ దానిని దుర్వినియోగం చేయకూడదు. ఎవ్వరయిన దుర్వినియోగం చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవడమే కాకుండా జైలులో జీవితం గడపాల్సి ఉంటుంది అని తెలిపారు.

ఈ అవగాహణ కార్యక్రమం పూర్తిగా పవర్పాయింటు ప్రజంటేషన్ ద్వారా వివరించడం జరిగింది. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులకు గల సందేహాలను నివృత్తి చేయడం జరిగింది.

ఈ సందర్భంగా అదనపు డి.సి.పి (అడ్మిన్) బస్వారెడ్డి నిజామాబాద్, ఆర్మూర్, బోధన్, ట్రాఫిక్ ఎ.సి.పిలు ఎల్.రాజా వెంకట్ రెడ్డి, జె. వెంకటేశ్వర్ రెడ్డి. పి. శ్రీనివాస్ మస్తాన్ అలీ, రూరల్ ఎస్.ఐ ఎమ్.డి ఆరీఫ్ఉద్దీన్ మరియు నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# టీయూసీఐ జిల్లా మహాసభను జయప్రదం చేయండి

**- టీయూసీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్**

నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 28 :




టీయూసీఐ జిల్లా మహాసభను జయప్రదం చేయాలని టీయూసీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్ పిలుపునిచ్చారు. ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయూసిఐ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కోటగల్లీలోని శ్రామిక భవన్ లో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టీయూసీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్ మాట్లాడుతూ జూన్ 1న జిల్లా కేంద్రంలోని కోటగల్లి ఎన్.ఆర్ భవన్ లో ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా జిల్లా మహాసభ నిర్వహిస్తున్నామన్నారు. ఈ మహాసభకు ముఖ్య వక్తులుగా టియుసిఐ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు హాజరవుతారన్నారు. జిల్లాలోని మున్సిపల్,గ్రామపంచాయతీ,కేజీబీవీ,మోడల్ స్కూల్,భవన నిర్మాణ,మిషన్ భగీరథ,హమాలీ,మోటారు రంగ కార్మికులు,బీడీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం,వేతనాల పెంపు కోసం,వారి ఉద్యోగ ఆరోగ్య భద్రత కోసం యూనియన్ ఆధ్వర్యంలో రాజీలేని పోరాటం చేశామన్నారు. ఈ నేపథ్యంలో గత పోరాటాలను సమీక్షించుకుని,భవిష్యత్తును కార్యాచరణను రూపొందించుకోవడం కోసం,కొత్త జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకోవడం కోసం జూన్ 1వ తేదీన జిల్లా మహాసభ నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలోని కార్మికులు,ప్రజలు ప్రజాస్వామ్యవాదులు ఈ మహాసభలను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో టీయూసీఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎం .వెంకన్న,డి.రాజేశ్వర్,జిల్లా సహాయ కార్యదర్శి బి.మల్లేష్,జిల్లా నాయకులు కిరణ్,సాయన్న,గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# మీ కాళ్ళు మొక్కుత బాంచన్ మా వడ్లు కొనండి

**- తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రోడ్డుపై రైతుల ధర్నా**

మహబూబాబాద్ ప్రతినిధి ( మన వెలుగు) మే 28 :





మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం కుమ్మరికుంట్ల గ్రామంలో బుదవారం దంతాలపల్లి సూర్యాపేట మెయిన్ రోడ్డు పై రైతులు ధాన్యం బస్తాలతో ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గత 55 రోజుల క్రితం కొనుగోలు కేంద్రానికి ధాన్యాన్ని తీసుకువచ్చామని, కొనుగోలు కేంద్ర నిర్వాహకుల నిర్లక్ష్యం వల్లనే ధాన్యం తడిసిందని, మామూళ్లు ఇచ్చిన వారికే కాంటాలు నిర్వహిస్తున్నారని నిరసన వ్యక్తం చేశారు. నిర్వాహకులు తమ ఇష్టానుసారంగా వ్యవహరించడం వల్ల తమ ధాన్యం తడిసిందని ఆవేదన వ్యక్తం చేస్తూ, తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో కొనుగోలు కేంద్ర నిర్వాహకులు నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. తక్షణమే స్పందించి సంబంధిత అధికారులు తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతుల డిమాండ్ చేశారు.
రైతులకు అన్యాయం జరుగుతుందని, ఇప్పటికైనా రైతులకు న్యాయం చేయాలని ధర్నా చేయడంతో భారీగా వాహనాలు నిలిచి ట్రాఫిక్ జామ్ అయ్యింది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పోలీసులు తహసీల్దార్ తో ఫోన్ లో మాట్లాడి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అడగడంతో దానికి తహాసీల్దార్ స్పందిస్తూ.. కొనుగోలు చేస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ధర్నాను విరమించారు. ఆరుకాలం కష్టపడి ధాన్యాన్ని పండిస్తే కొనుగోలు చేసే నాధుడే లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇంకా ఎన్నిరోజులు కొనుగోలు కేంద్రాల్లో పడిగాపులు కాయాలని రైతులు పోలీసులు, అధికారుల కాళ్ళు మొక్కడం కలచివేసింది. ధర్నాలో చల్లా గోవిందు, కోడి వెంకన్న, జటంగి రామచంద్రు, మంగి రామ్మూర్తి, కారుపోతుల, మీసాల సోమయ్య, దుండి శీను, తండా రామస్వామి, పాలకుర్తి బాబు, వెంకన్న, సోమలింగం బిక్షం, లక్ష్మయ్య, సోమయ్య, వెంకన్న, రాములు, గండసిరి పిచ్చయ్య, ఎరుకొండ ప్రశాంత్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులతో బీజేపీ నాయకుల సంబరాలు

**- ప్రధాని మోదీ, ఎంపీ అరవింద్ చిత్రపటాలకు క్షీరాభిషేకం**

నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 28 :



జాతీయ పసుపు బోర్డు కార్యాలయం కోసం ఎంపీ ధర్మపురి అరవింద్ ఎంతో కృషి చేశారని బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి అన్నారు .పసుపు బోర్డు కార్యాల యానికి భవనం మంజూరు కావడంతో బుధవారం బీజేపీ నాయకులు శ్రద్ధానంద్ గంజ్ లో సంబరాలు జరిపారు. ప్రధాని మోదీ, ఎంపీ అరవింద్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఎంపీ కృషి వల్లే కార్యాలయం వచ్చిందని వారు ప్రశంసించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి, రాష్ట్ర నాయకుడు మోహన్ రెడ్డి, జిల్లా నాయకులు న్యాలం రాజు, నాగోల్ల లక్ష్మీనారాయణ, స్రవంతి రెడ్డి, మాజీ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# పంటల మార్పిడి సుస్థిర వ్యవసాయంపైన రైతులకు అవగాహన

నారాయణపేట ప్రతినిధి (మన వెలుగు) మే 28 :



నారాయణపేట జిల్లా కొడంగల్ నియోజకవర్గం కోసిగి మండలం వ్యవసాయ అధికారి రామకృష్ణ పంటల మార్పిడి,సుస్థిర వ్యవసా యంపై రైతులకు కొన్ని సలహాలు సూచనలు అందించారు, అనగా ఒకే భూమిలో వరుసగా వివిధ రకాల పంటలను సాగు చేయడం. ఇది పర్యావరణ అనుకూలమైన వ్యవసాయ విధానం మాత్రమే కాక, రైతులకు ఆర్థికంగా కూడా లాభదా యకంగా ఉంటుందని,పంటల మార్పిడివలన ప్రయోజనాలు పప్పుదినుసుల పంటల సాగుతో నేలలో వాయు నత్రజని స్థిరపడటం వల్ల నేల సారవంతత పెరుగు తుందని,పంటల విభిన్నత వలన పురుగులు, తెగుళ్ల జీవచక్రం విరుగుతుండడంతో రసాయన మందుల వాడకం తగ్గుతుందని
జొన్న వంటి పంటలు నేలలో సోర్గోలేన్ అనే అల్లిలోకెమికల్ విడుదల చేస్తాయి, ఇది కలుపు మొక్కల పెరుగుదల మరియు వేరుజాతి పీడకులను అణచివే స్తుందని,పంటల మార్పిడి ద్వారా నేల నిర్మాణం మెరుగుపడి, నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుందని,
ఉపయోగకర సూక్ష్మజీవులు, పురుగులు వంటి జైవ వైవిధ్యం పెరుగుతుందని,ఎరువులు, రసాయనాల ఖర్చు తగ్గడంతో రైతులకు ఆర్థిక లాభాలు అందుతాయని,ఉదాహరణకు
జొన్న తర్వాత పప్పుదినుసులు సాగించడం వలన నేలలో నత్రజని నిల్వ పెరిగి పీహెచ్ సమతుల్యత మెరుగవుతుంది. జొన్న తర్వాత పత్తి పంట వేయడం ద్వారా ఒకే రకం పురుగుల నివాసం తగ్గి చీడ పీడలు నియంత్రించబడతాయని
పంటల మార్పిడి విధానం రైతుల ఆర్థిక భద్రతను, నేల ఆరోగ్యాన్ని మరియు దిగుబడిని పెంపొందించ డంలో కీలక పాత్ర పోషిస్తుంది. కావున రైతులందరూ పంట మార్పిడి అవలంబించాలని వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు సలహాలు, సూచనలు అందించారు

# పసుపు బోర్డు కార్యాలయా నికి భవనం కేటాయించిన రాష్ట్ర ప్రభుత్వానికి

**- జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి**

నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 28 :




పసుపు రైతుల ధ్యేయంగా ఎంపీ ధర్మపురి అర్వింద్ ఢిల్లీ కేంద్రంగా తీవ్ర కృషి చేసి జాతీయ పసుపు బోర్డును సాధించారని, నిజామాబాద్ జిల్లా కేంద్రంలో బోర్డు కార్యాలయాన్ని ఏర్పాటు చేయించారని పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి అన్నారు. నగరంలోని బీజేపీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు దినేశ్ కులాచారితో కలిసి బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పసుపు బోర్డు కార్యాలయం కోసం రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని కేటాయించిన రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. గత ప్రభుత్వం పసుపు రైతుల సంక్షేమానికి రూపాయి కేటాయించ లేదని విమర్శించారు. పసుపు రైతు సంక్షేమానికి కృషి చేస్తున్న ఎంపీ అర్వింద్ బోర్డు సాధించడాన్ని ఓర్వలేక మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి విమర్శలు చేస్తున్నారని అన్నారు. 2019 ఎన్నికల నాటి నుంచి అర్వింద్ పసుపు బోర్డు సాధించే సంకల్పంతో ప్రతిరోజూ శ్రమించారన్నారు. ఎన్నికల సమయంతో తాను వద్దని వారించినా పసుబోర్డు కోసం బాండ్ పేపర్ రాసించిన అర్వింద్ చివరకు బోర్డును సాధించి నిజామాబాద్ లో ఏర్పాటు చేయించారన్నారు. గతంలో ఎన్నడూ పసుపుపై చర్చ జరగలేదని, అర్వింద్ చిత్తశుద్ధి కారణంగానే పసుపు ధర, బోర్డుపై చర్చ ప్రారంభమైందన్నారు. బోర్డు కోసం మహారాష్ట్ర, తమిళనాడు పోటీపడినప్పటికీ అర్వింద్ రెండు నెలలు ఢిల్లీలోనే ఉండి తెలంగాణకు తీసుకువచ్చారని కొనియాడారు. అలాగే పసుపు ధర తగ్గకుండా ఉండాలనే ఉద్దేశంతో విదేశాల నుంచి అర్వింద్ కేంద్ర మంత్రి అమిత్ షాతో మాట్లాడి పసుపు దిగుమతి కాకుండా చర్యలు తీసుకున్నారని అన్నారు. విలేకరుల సమావేశంలో బీజేపీ మాజీ ఫ్లోర్ లీడర్ స్రవంతి, మాజీ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర వ్యవహార కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షిని కలిసిన రూరల్ ఎమ్మెల్యే



నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 28 :
హైదరాబాద్ లో బుధవారం జరిగిన తెలంగాణ రాష్ట్ర వ్యవహార కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి తో ప్రత్యేక సమావేశంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి సమావేశమయ్యారు. నిజామాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం,పార్టీ అమలు చేస్తున్న,విధి విధానాల గురించి నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డితో తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల కాంగ్రెస్ పార్టీ,మీనాక్షి నటరాజ్ ఏకాంతంగా సుదీర్ఘంగా చర్చించారు. నిజామాబాద్ జిల్లాలో ప్రతి నియోజకవర్గంలో, ప్రతి మండలాలలో,ప్రతి గ్రామాలలో వాడ వాడనా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి చేరుతున్నాయనే విషయంపై చర్చించారు. ఇందిరమ్మ ఇల్లు,సన్నబియ్యం,ఉచిత 200 యూనిట్ కరెంటు,రైతు భరోసా,వరి పంట బోనస్,మహిళలకు ఉచిత బస్సు,500 రూపాయలకే సిలిండర్, వంటి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై సుదీర్ఘంగా చర్చించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటింటికి తెలియజేయాలని మీనాక్షి నటరాజన్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి తో తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ని పటిష్టం చేయాలని రూరల్ ఎమ్మెల్యే కి సూచించారు.

## పశువుల అక్రమ రవాణాను నియంత్రించేందుకు అంతర్ జిల్లా చెక్ పోస్ట్ లు ఏర్పాటు

**- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) మే 28 :



పశువుల అక్రమ రవాణాను నిరోధించడానికి జిల్లాలో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుం దని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసి నిరంత రగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఈ చెక్‌పోస్టుల లో 24 గంటలు నిరంతర నిఘాలో ఉంటాయని, పోలీసు శాఖ మరియు పశుసం వర్ధక శాఖ సిబ్బంది షిఫ్టుల వారీగా సమన్వయంతో పనిచేస్తారని ఎస్పీ వివరించారు. పశువుల రవాణా అనేది నియమ నిబంధనల ప్రకారమే జరగాలని, అనుమతి పత్రాలు లేకుండా ఆవులు, దూడల ను రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుం దని హెచ్చరించారు. పశు వులను రవాణా చేసే ప్రతి వాహనంతో చెల్లుబాటు అయ్యే పత్రాలు తప్పని సరిగా ఉండాలనీ, ఎవ్వరు తమ ఆధారాలు లేకుండా రవాణాలో పాల్గొనరాదని సూచించారు. ఏ వ్యక్తి లేదా సంస్థ స్వయంగా వాహ నాలను ఆపకూడదనీ, ఈ విషయం లో ప్రజలు పోలీసులకు సహకరిం చాలని విజ్ఞప్తి చేశారు. ఎవరైనా అనుమానాస్పద రవాణా గమనిం చిన పక్షంలో వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించా రు. అదేవిధంగా సోషల్ మీడియా లో ద్వేషపూరిత, రెచ్చగొట్టే మరియు అసభ్యకరమైన పోస్టులు పెడితే, వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి మీడియా మానిటరింగ్ సెల్‌ను ఏర్పాటు చేసినట్టు ఎస్పీ పేర్కొన్నారు.

# స్పిరిట్ ప్రాజెక్ట్ నుంచి తప్పుకోవడం సరైనదేనా

## సందీప్ వంగా ఎందుకింతగా రియాక్ట్ అయ్యారు



అర్జున్ రెడ్డి సినిమాతో ఓవర్ నైట్ స్టార్ డైరెక్టర్ అనిపించుకున్న సందీప్ రెడ్డి వంగా అనూహ్యంగా వార్తల్లోకి వచ్చాడు. నిజానికి స్పిరిట్ సినిమా నుంచి దీపికా తప్పుకుందనే వార్త ముందు వెలుగులోకి వచ్చింది. దానికి దీపికా పెట్టిన కొన్ని కండిషన్స్ కారణమని కూడా అన్నారు. దీపికా పెట్టిన కండిషన్స్ నచ్చకపోవడంతో ఆమెను ప్రాజెక్టు నుంచి తప్పోమని కోరారని, దాంతో ఆమె వెళ్లిపోయిందని బయటకు తెలిసింది. అంతేకాదు, అనిమల్ సినిమాలో సెకండ్ హీరోయిన్ లాంటి పాత్రలో బోల్డ్ క్యారెక్టర్‌లో నటించిన తృప్తి డిమ్రి స్పిరిట్‌లో హీరోయిన్ అంటూ సందీప్ రెడ్డి ప్రకటించాడు. అయితే అనూహ్యంగా ఈ వార్తలు వచ్చిన తర్వాత బాలీవుడ్‌లో స్పిరిట్ ఒక ఏ రేటెడ్ సినిమా అని, ఎక్కువగా బోల్డ్ సీన్స్, లిప్ లాక్‌లు ఉండడంతోనే దీపికా నటించలేనని బయటకు వచ్చిందని బాలీవుడ్ మీడియా పోర్టల్స్‌లో ప్రచారం మొదలైంది. దీంతో ఈ విషయం మీద ఫైర్ అవుతూ సందీప్ రెడ్డి ట్వీట్ చేశాడు. సినిమా కథ చెప్పి మిమ్మల్ని సినిమాలోకి ఆహ్వానించినప్పుడే ఒక సైన్ చేయని నాన్ డిస్‌క్లోజర్ అగ్రిమెంట్‌లోకి మీరు అడుగుపెట్టినట్లే, కానీ మీరు ఒక యంగ్ యాక్టర్‌ని నాశనం చేయాలనే ఉద్దేశంతో ఆ సినిమా కథ బయటికి చెప్తున్నారని తెలిసింది. అక్కడే మీ క్యారెక్టర్ ఏంటో బయటపడుతుంది. ఇంకా ఈ ఫేక్ ఫెమినిజం ముసుగుతో ఏం చేయాలనుకుంటు న్నారు? సరే, ఈసారి కథ మొత్తం చెప్పండి, నాకు ఏమీ ఫరక్ పడదు అంటూ ఆయన రాసుకొచ్చాడు. అయితే నిజానికి దీపికా పడుకోనే గతంలో ఎప్పుడూ వివాదాల జోలికి వెళ్లలేదు. ఆమె పలువురు హీరోలతో డేటింగ్ చేస్తుందనే వార్తలు వచ్చినా సరే, వాటిని ఖండించలేదు సరికదా, తర్వాత ఒక స్టార్ హీరోని వివాహం చేసుకొని రిలేషన్‌లోకి అడుగు పెట్టింది. ఆమెను వెనకేసుకొస్తూ ఇప్పుడు బాలీవుడ్‌లో ఆర్టికల్స్ రావడంతో దాన్ని పిఆర్ స్టంట్ అంటూ సందీప్ రెడ్డి వంగాతో సహా చాలామంది అభివర్ణిస్తున్నారు. అయితే ఇక్కడ తప్పు ఎవరిది అనే ప్రస్తావన వస్తే, ఎవరిదీ అని కచ్చితంగా చెప్పలేని పరిస్థితి. ప్రాజెక్టు



నుంచి బయటకు వచ్చిన వారు ఎవరూ సినిమా మీద ఇలాంటి విషపు ప్రచారాలు చేయించలేదు. తనకంటూ ప్రత్యేకమైన ముద్ర వేసుకున్న సందీప్ రెడ్డి వంగా ఇమేజ్ మరికొంత డామేజ్ అయ్యే అవకాశం ఉంటుంది.



# రామ్‌చరణ్‌తో త్రివిక్రమ్ మూవీ

గుంటూరు కారం' సినిమా తర్వాత త్రివిక్రమ్ ఎవరితో సినిమా చేస్తాడు అనే విషయం మీద చాలా చర్చలు జరిగాయి. మొదట ఈ మాటల మాంత్రికుడు అల్లు అర్జున్‌కి కథ చెప్పాడు, దాదాపుగా అది ఫిక్స్ అయిపోయింది అనుకున్న తరుణంలో, అల్లు అర్జున్‌కి, కథ నచ్చకపోవడంతో ఆయన అట్లీతో సినిమా చేసేందుకు వెళ్లారు. ఇప్పుడు త్రివిక్రమ్ ఇతర హీరోలతో సినిమాలు చేసేందుకు ప్లానింగ్ చేసి, చివరికి వెంకటేష్ హీరోగా ఒక సినిమా ఫైనల్ చేశారు. ఇందులో హీరోయిన్‌గా రుక్మిని వసంత్ ని కూడా ఫిక్స్ చేశాడు. అయితే ఇప్పుడు ఈ మూవీకి సంబంధించిన మరో షాకింగ్ న్యూస్ వైరల్ అవుతుంది.

ఈ సినిమాలో ఒక కీలక పాత్ర కోసం రామ్ చరణ్‌ను సంప్రదించగా, ఆ పాత్రలో నటించేందుకు చరణ్ కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. ఇక త్వరలోనే ఆ సినిమా పట్టాలెక్కనున్నది. ఇక ఇప్పుడు మరో వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. దాని ప్రకారం రామ్ చరణ్ తర్వాత సినిమా కూడా త్రివిక్రమ్ శ్రీనివాస్‌తోనే ఉండబోతోంది. ప్రస్తుతానికి రామ్ చరణ్ 16వ సినిమాగా 'పెద్ది' రూపొందుతోంది. ఈ సినిమా పూర్తియిన వెంటనే ఆయన వెంకటేష్ సినిమాలో నటించబోతున్నాడు. ఆ సినిమా పూర్తి అయిన వెంటనే త్రివిక్రమ్, రామ్ చరణ్ కాంబినేషన్‌లో ఒక మంచి పాన్ ఇండియా సబ్జెక్ట్ రూపొందిస్తున్నారని తెలుస్తోంది. ఆ రకంగా రామ్ చరణ్ బ్యాక్ టు- బ్యాక్ ప్రాజెక్ట్స్ గురూజీ తోనే చేయబోతున్నాడు. మరో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, ఇప్పటివరకు త్రివిక్రమ్ ఏ సినిమా చేసినా సితార ఎంటర్-టైన్‌మెంట్స్ లేదా హారిక హాసినితోనే చేసేవాడు. కానీ ఇప్పుడు రామ్ చరణ్‌తో చేయబోయే సినిమాకి కొత్త బ్యానర్ ఒకటి రంగంలోకి దిగబోతున్నట్లుగా తెలుస్తోంది.



# ఫహాద్‌తో కలిసి పనిచేయాలనుకుంటున్నా!

మరికొద్ది రోజుల్లో 'ఆల్ఫా'తో తనలోని యాక్షన్ కోణాన్ని తెరపై ఆవిష్కరించడానికి ముస్తాబవుతోంది బాలీవుడ్ అందాల తార అలియా భట్ . ఇప్పుడామె మలయాళ విలక్షణ నటుడు ఫహాద్ ఫాజిల్‌తో నటించాలనుకుంటున్నట్లు తన మనసులోని మాటను బయటపెట్టింది. ఇటీవలే కేన్స్‌లో మెరిసిన ఈ భామ ఓ ఆంగ్ల మీడియాతో మాట్లాడుతూ ఫహాద్ పట్ల తనకున్న అభిమానాన్ని వ్యక్తం చేసింది. "ఫహాద్ నిజంగా నేను ఆరాధించే నటుల్లో ఒకరు. ఆయన చాలా అద్భుతమైన నటుడు. ఆయన నటించిన చిత్రాల్లో 'ఆవేశం' నాకు చాలా ఇష్టం. కచ్చితంగా అవకాశం వస్తే అతనితో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నా" అని చెప్పుకొచ్చింది. "ఇప్పుడు భాషతో సంబంధం లేకుండా సినిమాల్ని ఆస్వాదిస్తున్నారు ప్రేక్షకులు. అందుకే చిత్రపరిశ్రమలన్నీ ఒకే యూనిట్ అని మహమ్మారి రోజుల్లో తెలుసుకున్నా" అని అంది అలియా. ప్రస్తుతం 'లవ్ అండ్ వార్' సినిమా చిత్రీకరణలో ఉందామె.

# కమల్‌తో అనుబంధం మరువలేనిది

## థగ్‌లైఫ్ ప్రమోషన్‌లో శివరాజ్ కుమార్



తమిళ సూపర్ స్టార్ కమల్ హాసన్ కు ఎలాంటి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉందో మనకు తెలిసిందే హీరోలో సైతం ఆయనకు పిచ్చ ఫ్యాన్స్ ఉన్నారు. ఇక ప్రజంట్ మణిరత్నం దర్శకత్వంలో 'థగ్ లైఫ్' మూవీ నటించాడు. త్రిష, శింబు వంటి స్టార్స్ అందరూ భాగం కాబోతున్న ఈ సినిమా విడుదలకు సిద్ధంగా ఉంది. ఈ క్రమంలో ప్రమోషన్ కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి. ఇటీవల చెన్నైలో ఈ సినిమా ఆడియో ఈవెంట్‌లో ఎంతో అద్భుతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శివరాజ్ కుమార్, తన అభిమాన నటుడి గురించి మాట్లాడుతూ భావోద్వేగానికి గురయ్యారు. ఒకసారి కమల్ సర్ మా ఇంటికి వచ్చారు. నాన్నగారితో మాట్లాడుతుంటే నేను పక్కన నిలబడి ఆయన్నే చూస్తూ ఉన్నాను. అప్పుడు ఆయన నన్ను చూసి షేక్‌హ్యాండ్ ఇచ్చారు. ఆ తర్వాత నేను ఆయన్ని కౌగిలించుకోవచ్చా అని అడిగాను, ఆయన నవ్వుతూ సరే అన్నారు. ఆ తర్వాత నేను మూడు రోజుల వరకు స్నానం చేయలేదు. ఆయన వాసన నాపై అలాగే ఉండాలని. ఆయనంటే నాకు అంత అభిమానం. అలాగే నేను క్యాన్సర్‌తో పోరాడుతున్న సమయంలో కమల్ హాసన్ నుంచి వచ్చిన ఫోన్ కాల్ ఎప్పటికి మర్చిపోలేను. నాకు నా తండ్రి డాక్టర్ రాజ్‌కుమార్‌తో మాట్లాడినట్లు- అనిపించింది' అని శివరాజ్ కుమార్ వెల్లడించారు.

# మిరాయ్ టీజర్ అదుర్స్




హనుమాన్' లాంటి భారీ హిట్ అందుకున్నా తేజ సజ్జ మళ్ళీ అదే తరహాలో 'మిరాయ్' వంటి భారీ పాన్ వరల్డ్ చిత్రంతో వస్తున్నాడు. యంగ్ అండ్ టాలెంటెడ్ దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని తెరకెక్కిస్తున్న ఈ షూటింగ్‌కి, కొంచెం ఎక్కువ సమయం తీసుకుంటున్నప్పటికీ ఆ మధ్య వచ్చిన గ్లింప్స్ అందరికీ షాకిచ్చింది. ఒక్కో పోస్టర్ మాత్రం మూవీ అంచనాలు బాగా పెంచేసింది. ఇక ఈ రోజె అవై-టె-డ్ టీ-జర్‌ని రిలీజ్ చేశారు మేకర్స్. టీజర్ ఊహించని రీతిలో ఉందని చెప్పాలి. ఒక్క మాటలో చెప్పాలంటే మరో ప్రపంచంలోకి తీసుకెళ్లేలా ఉంది. ఇండియన్ సినిమా దగ్గర ఎన్నో భారీ సినిమాలు వస్తున్నాయి కానీ కంటెంట్ ఉంటే దానికి తగ్గట్టుగా కావాల్సిన ప్రామిసింగ్ విజువల్స్ కూడా చాలా మెయిన్. ఇక 'మిరాయ్' దానికి అతీతంగా ఉందని చెప్పడంలో సందేహం లేదు. స్టన్నింగ్ విజువల్ ఎఫెక్ట్స్‌తో ఒక హాలీవుడ్ సినిమా చూస్తున్న ఫీల్ వచ్చింది. ముఖ్యంగా మంచు మనోజ్.. అదరకొట్టాడు. సాహస సన్నివేశాల్లో తేజ ఎక్కడా కూడా అసలు కాంప్రమైజ్ అయినట్టే కనిపించడం లేదు. అలాగే ఇండియన్ సినిమాకు ఒక సరికొత్త అవుట్ ఆఫ్ ది బాక్స్ సినిమాగా ఇవ్వబోతున్నట్లు- తెలుస్తుంది. ఇక లాస్ట్ షాట్‌లో రాముని రాకపై చూపించిన విజువల్ వర్ణనాతీతం.. మొత్తానికి 'మిరాయ్' తెలుగు

# హరిహర వీరమల్లులో

## అదిపోతున్న సాంగ్స్



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా, దర్శకులు క్రిష్ జాగర్లమూడి అలాగే జ్యోతి కృష్ణలు తెరకెక్కించిన భారీ పాన్ ఇండియా చిత్రం 'హరిహర వీరమల్లు'. నిధి అగర్వాల్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ మూవీ ఎప్పుడో రావాల్సింది.. కానీ ఎన్నో ఇబ్బందులు ఎదురుకొని ఫైనల్‌గా ఈ జూన్ 12న గ్రాండ్ గా పాన్ ఇండియా లెవెల్ లో రిలీజ్ కాబోతుంది. ఇక విడుదల సమయం దగ్గర పడుతుండడంతో, ఒక్కో అప్ డేట్ వదులుతున్నారు మూవీ మేకర్స్. కాగా ఇప్పటికే మూడు పాటలు రిలీజ్ కాగా, తాజాగా సినిమా నుంచి నాలుగో సాంగ్ కూడా విడుదలైంది. ఇక ఈ సాంగ్ లో నిధి లుక్ అదిరిపోయింది. లిరిక్స్ బ్యాగ్రౌండ్ స్మూత్‌గా కిక్కిచ్చేలా ఉందని చెప్పాలి. కీరవాణి మంచి ట్యూన్‌ని అందించగా శ్రీహర్ష ఈమని ఇచ్చిన సాహిత్యం కూడా బాగుంది. ఇక ఈ సాంగ్ లో లిప్సిక భాష్యం గొంతు, బాగా ప్లస్ అయ్యిందని చెప్పాలి. అలాగే సాంగ్ లో విజువల్స్ కూడా ఒకింత ఆశ్చర్యకరంగా ఉన్నాయి. సాంగ్ మూడ్ కి తగ్గట్టుగా సెట్ చేసిన సెట్టింగ్స్ విశేషంగా ఆకట్టు-కుంటు-న్నాయి. ఇక నిధి అగర్వాల్ అయితే మెయిన్ ఎసెట్ అని చెప్పవచ్చు. తన గ్లామర్ ఇంకా తన డాన్స్ మూమెంట్స్ సాంగ్ లో చాలా బాగున్నాయి. మొత్తానికి నాలుగో పాట కూడా అదిరిపోయింది.